ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే శంకరనారాయణ



సానిపల్లిలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ

రొద్దం: రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ అన్నారు. సానిపల్లి గ్రామంలో గురువారం ఎమ్మెల్యే ఎమ్మెల్సీ సానిపల్లి మంగమ్మతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అందులో భాగంగా మంత్రుల దగ్గర నుంచి వార్డు సభ్యుల వరకూ గ్రామాల్లో తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, ఇంకా చేయాల్సిన పనులను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర చరిత్రలో ఎవ్వరికీ సాధ్యంకాని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సీఎం జగన్ శ్రీకారం చుట్టడంతో గడపగడపలో ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను నేరుగా వ్యక్తిగత ఖాతాల్లో జమ చేస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. చంద్రబాబు చెప్పే మాయమాటలకు ఎవరు మోసపోవద్దన్నారు.

కమ్యూనిటీ భవనానికి భూమిపూజ

ఆంజనేయస్వామి ఆలయం వద్ద రూ.10 లక్షలతో కమ్యూనిటీ భవనానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భూమి పూజ చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పరమేశ్వరయ్య, ఎంపీపీ చంద్రశేఖర్, ఎంపీటీసీ శంకర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, సచివాలయల సమన్వయకర్త రవిశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ధనుంజయ, రొద్దం, కలిపి సింగిల్ విండో చైర్మన్లు లక్ష్మినారాయణరెడ్డి, కేపీ శ్రీనివాసులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ రాజారెడ్డి, నాయకులు ఎస్ నారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, తహసీల్దార్ అనంతశాంతి, ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయం

పెనుకొండ రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ న్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. గురువారం సత్తారుపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగానే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల హామీలను 99 శాతం అమలు పర్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఎంపీపీ గీత, జెడ్పీటీసీ శ్రీరాములు, ఎంపీడీఓ శివశంకరప్ప, నగర కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాబు, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రకాశ్ రెడ్డి, నాయకులు కొండలరాయుడు, శ్యాంనాయక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం



బాధిత కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న మధుమతిరెడ్డి

హిందూపురం అర్బన్: మండలంలోని ఎం.బీరేపల్లి సర్పంచ్ శ్రీనివాసరెడ్డి తల్లి వెంకటమ్మ గురువారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకులు వేణురెడ్డి, మధుమతిరెడ్డి, హనుమంతరెడ్డి, ఆనందరెడ్డి, తిప్పేరుద్రయ్య తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ రామాంజినేయులు, సర్పంచ్ నంజప్ప, ఎంపీటీసీ కృష్ణవేణి, నాయకుడు రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు



మాట్లాడుతున్న తహసీల్దారు సౌజన్యలక్ష్మి

పరిగి: పంటల సాగులో సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధించవచ్చని తహసీల్దారు సౌజన్యలక్ష్మి, ఏఓ విజయభారతి పేర్కొన్నారు. గురువారం పంటకోత ప్రయోగాల నిర్వహణపై స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఉప గణాంకాధికారి స్నేహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులు ఈక్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. అనంతరం పంట కోత ప్రయోగాలు ఎలా చేపట్టాలో వివరించారు. డివిజనల్ డీవైఎస్‌ఓ మల్లికార్జున, ఆర్బీకే సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

పెనుకొండ: ఉత్తమ సేవలతోనే ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందని ఎంపీడీఓ శివశంకరప్ప పేర్కొన్నారు. పట్టణంలోని సెంట్రల్ ఉన్నత పాఠశాలలో గురువారం ఇటీవల ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న పాఠశాల ఇన్‌స్ట్రక్టర్ నాజినీన్ బేగంను ఎంపీడీఓతో పాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు సన్మానించారు. నాయకులు రామాంజినేయులు, నరసింహులు, అడ్వకేట్ రామకృష్ణ, వెంకటేశులు, కొల్లప్ప, నారాయణ, రవూఫ్, సిరాజుద్దీన్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీకి సన్మానం



డీఎస్పీని సన్మానిస్తున్న దూదేకుల, నూర్‌బాషా సంఘం నాయకులు

పెనుకొండ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న డీఎస్పీ హుస్సేన్ పీరాను స్థానిక మిట్టాంజనేయ స్వామి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. డీఎస్పీ సేవలను నాయకులు కొనియాడారు. మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, నారాయణస్వామి, దండోరా రామాంజి, వెంకటేసులు, బాషా తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న డీఎస్పీ హుస్సేన్ పీరా, సీఐగా పదోన్నతి పొందిన కియా ఎస్‌ఐ వెంకటరమణను గురువారం సోమందేపల్లికి చెందిన దూదేకుల, నూర్‌బాషా సంఘం నాయకులు డీఎస్పీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మాజీ ఉపసర్పంచ్ యూడీ కుళ్లాయప్ప, అన్సర్, దస్తగిరి, యూడీ బాబు, ఫక్రోద్దిన్, ఈ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి కురుబ సంఘం ఆర్థిక సాయం



విద్యార్థికి నగదు అందిస్తున్న కురుబ సంఘం నాయకులు

పెనుకొండ: ఆర్థిక ఇబ్బందితో ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న డేనియల్‌నాయక్ అనే విద్యార్థికి కురుబ సంఘం నాయకులు గురువారం ఆర్థిక సాయం అందించారు. పట్టణంలోని ఆల్విన్ కాలనీలో నివాసం ఉటున్న రవీంద్రనాథ్ కుమారుడు డేనియల్‌నాయక్ కర్నూలు విశ్వభారతి మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సాటు సాధించాడు. రూ.1.6 లక్షల ఫీజు చెల్లించాల్సి ఉంది. విషయం తెలుసుకున్న కురుబసంఘం నాయకులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం. రామకృష్ణ చేతుల మీదుగా రూ.15 వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామాంజినేయులు, సర్పంచ్ పరమేశ్వరప్ప, మండల అగ్రి బోర్డు చైర్మన్ కొండలరాయుడు, ఆదినారాయణ, భాను తదితరులు ఉన్నారు.

నేడు మార్కెట్‌యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

పెనుకొండ: పెనుకొండ మార్కెట్‌యార్డ్ చైర్మన్‌గా కలిపి శ్రీనివాసులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల శ్రీనివాసులును మార్కెట్‌యార్డు చైర్మన్‌గా ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయన ఉదయం 10 గంటలకు స్థానిక మార్కెట్‌యార్డ్‌లో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొననున్నారు.

మాజీ కౌన్సిలర్ మృతి

మడకశిర: మున్సిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లికి చెందిన మాజీ కౌన్సిలర్ గంగాధరస్వామి (75) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన 20వ వార్డు తొలి కౌన్సిలర్‌గా పనిచేశారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే తిప్పేస్వామి, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రకాశ్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు సంతాపం వ్యక్తం చేశారు.

నేడు హుండీ కానుకల లెక్కింపు

లేపాక్షి: లేపాక్షిలోని వీరభద్రస్వామి దేవాలయ హుండీ కానుకలను శుక్రవారం ఉదయం 11 గంటలకు లెక్కిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్రమశిక్షణ అలవరచుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్

పావగడ: విద్యతో పాటు క్రమశిక్షణ అలవరచుకోవాలని ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ విద్యార్థినులకు సూచించారు. పట్టణ సమీపంలోని కురుబరహళ్లి గేట్ వద్ద ఉన్న ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో గురువారం నిర్వహించిన తృతీయ డిగ్రీ విద్యార్థినుల వీడ్కోలు సభలో ఆయన మాట్లాడుతూ చదువు జ్ఞానం అందిస్తే సంస్కారం సమాజంలో ఎలా బతకాలో నేర్పిస్తుందన్నారు. కళాశాల పట్టణానికి దూరంగా ఉండడంతో విద్యార్థుల సౌకర్యార్థం ప్రైవేట్ బస్సులు కళాశాల వద్ద నిలిపేలా ఏర్పాటు చేశానన్నారు. త్వరలోనే కేఎస్ఆర్టీసీ బస్సులను సైతం నిలిపేలా చర్యలు తీసుకుంటానన్నారు. కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మిస్తామన్నారు. అనంతరం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజయం సాధించిన విద్యార్థినులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో తుమకూరు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రసన్నకుమార్, ప్రిన్సిపాల్ మారప్ప, అధ్యాపకులు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

పెనుకొండ: పట్టణ సమీపంలోని బెహలూల్‌షా దర్గా వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల మేరకు.. అనంతపురానికి చెందిన రియాజ్‌బాషా బైక్‌పై సోమందేపల్లి వైపు నుంచి అనంతపురం వైపు బయలుదేరాడు. బెహలూల్‌షా దర్గా వద్ద ఉన్న ఫళంగా పశువులు అడ్డం రావడంతో పట్టుతప్పి రోడ్డుపై పడ్డాడు. ఈక్రమంలో వెనుక వస్తున్న ఐచర్ వాహనాన్ని డ్రైవర్ వాహనాన్ని డివైడర్ వైపు మళ్లించడంతో అదుపుతప్పి రోడ్డుపై అడ్డంగా పడిపోయింది. ఐచర్ వాహనంలోని కవర్లు రోడ్డుపై చెల్లాచెదరుగా పడిపోయాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఏఎస్ఐ మారుతిరావు సిబ్బంది ప్రమాద స్థలికి చేరుకుని ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు చేపట్టారు. కాగా గాయపడిన రియాజ్‌ను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సిఫారసు మేరకు అనంతపురం తీసుకెళ్లారు.

జోనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో సత్తా



ట్రోఫీ అందుకుంటున్న శ్రీసత్యసాయి జిల్లా జట్టు

హిందూపురం టౌన్: కడపలో ఈనెల 16న జరిగిన జోనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో శ్రీ సత్యసాయి జిల్లా జట్టు 2వ స్థానంలో నిలిచింది. జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జేవీ అనిల్‌కుమార్ గురువారం విలేకరులతో మాట్లాడారు. జోనల్ పోటీల్లో అనంతపురం, సత్యసాయి, కడప, నంద్యాల, కర్నూలు జిల్లాల జట్లు పోటీ పడ్డాయన్నారు. ప్రతి జట్టుకు మరో జట్టుతో తలపడ్డాయన్నారు. ఇందులో అనంతపురం జట్టు 8 పాయింట్లు, సత్యసాయి జిల్లా జట్టు 8 పాయింట్లతో సమానంగా నిలవగా.. జట్టు చేసిన గోల్స్, జట్టు తిన్న గోల్స్ ఆధారంగా అనంతపురం జట్టు మొదటి స్థానంలో నిలిచిందన్నారు. త్వరలో జరిగే ఇంటర్ జోనల్ స్థాయి పోటీల్లో సత్యసాయి జిల్లా జట్టు పాల్గొంటుందన్నారు. ప్రతిభ గల జట్టును తీర్చిదిద్దిన కోచ్‌లు చైతన్య, అసోసియేషన్ కార్యదర్శి మహమ్మద్ సలీమ్, క్రీడాకారులను అభినందించారు.

కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ



ప్రశంసాపత్రాలను చూపుతున్న విద్యార్థులు

హిందూపురం టౌన్: విశాఖపట్నంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో బుధవారం జరిగిన 21వ రాష్ట్ర కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పురం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పట్టణంలోని పాంచజన్య పాఠశాల విద్యార్థిని నేహా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ధనుష్ ప్రథమ స్థానంలో నిలిచారు. దీప్తి పాఠశాల విద్యార్థి కౌశిక్, లోటస్ పాఠశాల విద్యార్థి జాన్ విక్టర్ తృతీయ స్థానంలో నిలిచారు. గురువారం స్థానిక ఇందిరా పార్కులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరాటే ఇన్‌స్ట్రక్టర్ సెన్సెయి ఫైరోజ్ ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం కరాటే మాస్టర్‌ను విద్యార్థుల తల్లిదండ్రులు సన్మానించారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్



ప్రయాణికుడికి సెల్‌ఫోన్ అందిస్తున్న ఆర్టీసీ అధికారులు, కండక్టర్ రజియాబీ

ధర్మవరం అర్బన్: ధర్మవరం డిపో నుంచి అనంతపురం వెళ్లే ఆర్డినరీ బస్సులో సెల్‌ఫోన్ మర్చిపోయిన ఓ ప్రయాణికుడికి కండక్టర్ రజియాబీ సెల్‌ఫోన్ అందజేసి, నిజాయితీ చాటుకున్నారు. వివరాలు.. బత్తలపల్లికి చెందిన కుమార్ ధర్మవరంలో బస్సు ఎక్కి బత్తలపల్లిలో దిగాడు. దిగే సమయంలో తన జేబులో ఉన్న రూ.23 వేలు విలువ చేసే సెల్‌ఫోన్ బస్సులో మర్చిపోయాడు. కండక్టర్ రజియాబి సెల్‌ఫోన్‌ను తీసుకుని ఆర్టీసీ బస్టాండ్‌లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశులు, ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రేమ్‌కుమార్‌కు అందజేశారు. అనంతరం వారు ప్రయాణికుడు కుమార్‌ను పిలిపించి సెల్‌ఫోన్ అందజేశారు.

ఈ–క్రాప్ నమోదు చేసుకోండి



అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ నాగరాజు

లేపాక్షి: ఖరీఫ్ సీజనల్‌లో మండల వ్యాప్తంగా పంటలు సాగు చేసిన రైతులందరూ ఈ–క్రాప్ నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి శ్రీలత తెలిపారు. గురువారం ఉదయం ఈ–క్రాప్ నమోదును పరిశీలించారు. ఈ–పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు, క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ, మద్దతు ధర వర్తిస్తాయన్నారు.

చిలమత్తూరు: మండలంలోని రైతులు తాము సాగు చేసిన పంటలను నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ నాగరాజు, ఏఓ వంశీకృష్ణ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయాధికారులు, రెవెన్యూ అకారులకు పంట నమోదు, పంట కోత ప్రయోగాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సెప్టెంబరు 15లోపు పంటల నమోదు పూర్తి చేసుకోవాలన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఓ భార్గవి, ఏఈఓలు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

అమరాపురం: మండల వ్యాప్తంగా రైతులు సాగు చేసిన పంటలను సెప్టెంబర్ 15 లోపు వందశాతం ఈ–క్రాప్ నమోదు చేయాలని మండల వ్యవసాయాధికారి మంజునాథ తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ఆర్బీకేలో సచివాలయం వీఏఏ, వీఎస్ఏ, వీహెచ్ఏలతో పాటు వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటల వివరాలను తప్పక క్షేత్ర స్థాయికి వెళ్లి నమోదు చేయాలని సూచించారు. అనంతరం పంటకోత ప్రయోగాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఓ, ఆర్ఐ గిరియప్ప, అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

సోమందేపల్లి: బ్రహ్మసముద్రం 2వ వార్డు సభ్యుడి ఉప ఎన్నికలో భాగంగా పోలింగ్ ఏర్పాట్లను ఏఆర్ఓ నాగరాజురావు గురువారం పరిశీలించారు. శనివారం పోలింగ్ తోపాటు కౌంటింగ్ ఉంటుందని తెలిపారు. పోలింగ్‌కు ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు.

ఎస్ఐకు సన్మానం



ఎస్ఐ వెంకటరమణను అభినందిస్తున్న దృశ్యం

సోమందేపల్లి: కియా పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటరమణకు సీఐగా పదోన్నతి లభించిన నేపథ్యంలో గురువారం ఎంపీపీ గంగమ్మ స్వగృహంలో ఆయనను వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాల, శాలువాతో సత్కరించారు. గతంలో సోమందేపల్లి ఎస్ఐగా ఆయన అందించిన సేవలను వారు కొనియాడారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ కుమార్, వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ వెంకటరత్నం, ఎస్సీసెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

అమరాపురం: మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ మునిస్వామి కోరారు. ఈ నెల 19 నుంచి 25వ తేదీ లోపు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అమరాపురం సచివాలయం -1లో ఓసీ (మహిళ)1, హలుకూరు -2లో ఎస్సీ (మహిళ)2, వి.అగ్రహారం సచివాలయంలో ఎస్సీ (పురుషుడు) 1, ఎస్సీ (మహిళ) -1 పోస్టు ఖాళీగా ఉన్నాయన్నారు.

ఉపేంద్రరెడ్డిని గెలిపించండి



చలివెందలలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ సమన్వయకర్త దీపిక, మధుమతి రెడ్డి

హిందూపురం: చలివెందల సర్పంచ్ ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి ఉపేంద్రరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక, మహిళా నేత చౌళూరు మధుమతి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం వారు అభ్యర్థితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంచం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, పార్టీ నేతలు, పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

గోరంట్ల: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాలసముద్రం సచివాలయ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లోకేష్‌నాయక్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ జయరాంనాయక్ ఆధ్వర్యంలో లోకేష్‌నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ రఘునాథగుప్త, ఏఓ సూర్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ నవీన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సేవలందించడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి సూచించారు. గురువారం ఆస్పత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య సేవలందించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దన్నారు. డాక్టర్లు, సిబ్బంది రోగులకు అందు బాటులో ఉండాలన్నారు. సమయానికి విధులకు హాజరై రోగులకు అవసరమైన వైద్య సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలందించడానికి పెద్ద పీట వేస్తోందన్నారు. వైద్య రంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంస్కరణలు తీసుకువచ్చి పేదలకు వైద్య సేవలను దగ్గర చేశారన్నారు.ఈ విషయాన్ని డాక్టర్లు, సిబ్బంది గుర్తించి పని చేయాలన్నారు. రాత్రి వేళల్లో డాక్టర్లు ఆస్పత్రిలో అందుబాటులో ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆస్పత్రి అభివృద్ధికి త కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎంఓ డాక్టర్ దివాకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శశిరేఖ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుతో ఆరోగ్యం

రొళ్ల: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ రామలక్ష్మమ్మ, ఈఓఆర్డీ క్రిష్ణప్ప తెలిపారు. గురువారం పట్టణంలోని రామాలయం వీధి, కుమ్మరి వీధితో పాటు ఎస్సీ కాలనీలోని మురికి కాలువలో పేరుకు పోయిన చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను పారిశుద్ధ్య కార్మికులచే తొలగింపజేశారు. వారు మాట్లాడుతూ ఇంట్లోని తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచితే కార్మికులు వచ్చి సేకరిస్తారన్నారు. వ్యర్థాలను సంపద తయారీ కేంద్రాలకు తరలించి సేంద్రీయ ఎరువులు తయారు చేసి రైతులకు విక్రయిస్తామన్నారు. ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

పరిగి: ఎర్రగుంట సర్పంచ్ బాలకృష్ణ తన ఔదార్యాన్ని చాటారు. తన స్వగ్రామం తిరుమలదేవరపల్లిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి అందించారు. గురువారం స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, విద్యార్థుల అభ్యున్నతికి చేపట్టాల్సిన కార్యక్రమాలతో పాటూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ గంగాధర్, ఉపాధ్యాయులు వెంకటేష్, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

లేపాక్షి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ వెంకటరత్నమ్మ అధ్యతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ నరసింహానాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, డివిజన్, మండల, గ్రామస్థాయి అధికారులు హాజరు కావాలన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

మడకశిరరూరల్: మండలంలోని సిద్దగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మడకశిర రోటరీ క్లబ్ సహకారంతో క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు 110 మొక్కలను నాటి నీరుపోశారు. మొక్కల పెంపకం ద్వారా కలిగే లాభాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.

20న మూర్ఛ వ్యాధి చికిత్స శిబిరం

హిందూపురం టౌన్: పట్టణంలోని ఆర్పీజీటీ రోడ్డులోని అల్‌హిలాల్ పాఠశాలలో ఈనెల 20న మూర్ఛ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు జేవీవీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రామ్మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి రెండు నెలలకు సరిపడా మందులను ఉచితంగా అందిస్తామన్నారు.

వార్డు అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

అగళి: అగళి పంచాయతీలోని రెండో వార్డు మెంబర్ స్థానానికి వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేసిన లక్ష్మీనరసింహయ్యను గెలిపించాలని గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. స్టూల్ గుర్తుకు ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలనిఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మహేంద్ర, సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపీపీ రేణుక, నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: మండలంలోని గుణేమోరుబగల్ 10వ వార్డు మెంబర్‌గా వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీచేస్తున్న నాగరాజును గెలిపించాలని ఎంపీపీ రాధమ్మ సూచించారు. గురువారం మండల ంలోని ఆచారిపాళ్యంలో ప్రచారం నిర్వహించారు. సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచ్‌లు యంజరెగౌడ్, రంగస్వామి, లక్ష్మీనారాయణ, నరసమ్మ, ఎంపీటీసీలు సిద్దేష్, రాజు, మండల బీసీ, ఎస్సీ సెల్ కన్వీనర్లు పాండు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని నిద్రగట్ట పంచాయతీ 4వ వార్డుకు జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరచిన అభ్యర్థి తిప్పమ్మకు ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, నాయకులు నటరాజు, ఈరన్న కోరారు. వారు గురువారం రాత్రి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. నాయకులు పీఆర్ మూర్తి, మంజునాథ, నారాయణ, ప్రసాద్, శివకుమార్, శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు.